## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి.

**శామీర్‌పేట, జూన్ 18:** లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ తరగతులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమన్నారు. ఈ శిక్షణ 45 రోజులు ఉంటుందన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్లు యాదగిరిరెడ్డి, డీఐఓ బలరాం, లైసెన్స్ సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సెలక్షన్స్‌కు ఇద్దరు ఎంపిక



మండల స్థాయి సెలక్షన్స్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో భాగ్యమణి.

**శామీర్‌పేట,జూన్ 18:** రాష్ట్ర క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి సెలక్షన్స్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో భాగ్యమణి తెలిపారు. మూడుచింతలపల్లి మినీ స్టేడియంలో రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు మండల స్థాయి సెలక్షన్స్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మూడుచింతలపల్లి మండలంలో మొత్తం 4 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షల్లో ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఇద్దరు ఈనెల 23న నగరంలో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు కవిత, జ్యోతి, పీటీసీలు వరలక్ష్మి, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

**ఘట్ కేసర్, జూన్ 18:** పేద విద్యార్థులపై భారంపడే బస్‌పాస్ చార్జీల పెంపుదలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చింతల అనిల్ డిమాండ్ చేశారు. ఘట్ కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో బస్‌పాస్ చార్జీల పెంపును నిరసిస్తూ ర్యాలీ, రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నీరజ్, నాయకులు యశ్వంత్, శివ, శ్రీరామ్, భాను, ప్రశాంత్, గోపి పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ పట్టణంలోని జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు



మల్లాపూర్ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ ప్రభుదాసుతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



జర్నలిస్టు సురేష్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మల్లాపూర్, జూన్ 18:** ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని నరసింహనగర్ కాలనీలో రూ.7.50 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రభుదాసు, మజీ కార్పొరేటర్‌జి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ ప్రెసిడెంట్ అరుణ్, రంగుప్రసాద్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

#### జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలి

**ఉప్పల్:** ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు మాదిరాజు సురేష్ సంస్మరణ సభను బుధవారం ఉప్పల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జిరాగిడి లక్ష్మారెడ్డి, జర్నలిస్టులు, పలు పార్టీల నాయకులు హాజరై సురేష్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు సురేష్ మృతిని ఎవరు జీర్ణించుకోలేక పోతున్నారని, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సురేష్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.సురేష్ కుటుంబానికి తనవంతుగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి జర్నలిస్టు సురేష్ కుటుంబానికి రూ.1 లక్షఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సంస్మరణ సభకు సురేష్ సతీమణి, కూతురుతో పాటు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సభలో ఉప్పల్ గ్రామ ప్రముఖుడు నరసింహారెడ్డి, ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ శివారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్‌శేకర్, మధుసూదన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రఘుపతిరెడ్డి, బాలకృష్ణ, ఏ. మోహన్ రెడ్డి, నాగరాజు, కొండల్ రెడ్డి, నర్సింగరావు, నరేష్, రవీందర్ రెడ్డి,జగన్, కిరణ్ , నిరంజన్, మహేందర్‌రెడ్డి, సంపత్, సుధాకర్ శెట్టి, సుధాకర్ రెడ్డి, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, తహసీల్దార్ వాణిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సునీల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు సురేష్ సంస్మరణ సభలో పలువురు నివాళులర్పించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, కార్యదర్శి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సురేష్ కుటుంబానికి మీడియా అకాడమీ నుంచి వచ్చే ఆర్థిక సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్ పత్రిక యాజమాన్యం, ఎడిటర్ వేణు గోపాల్ శర్మ తన సంస్థ నుంచి రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని సురేష్ కుటుంబానికి అందజేశారు.

#### వాహనదారులను వేధించొద్దు

ఉప్పల్‌లో స్కూల్ వ్యాన్, ఆటో డ్రైవర్లను ట్రాఫిక్ పోలీసులు జరిమానాల పేరుతో వేధించడండో స్థానిక డ్రైవర్లు బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్టీఏ కార్యాలయం లో బుధవారం ఎమ్మెల్యే వెళ్లి అధికారులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారుకు సూచించారు. స్కూల్,ఆటో డ్రైవర్స్‌కు అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, డ్రైవర్స్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి:ఎమ్మెల్యే మర్రి



బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**మల్కాజిగిరి, జూన్ 18:** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో వరద ముంపుకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేరేడ్‌మెట్ , గౌతమ్‌నగర్, బొల్లారం గేట్‌ల వద్ద రైల్వే శాఖ సహకారంతో ఆర్‌యూబీలను నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

#### పురాతనమైన పీర్ల కొట్టాన్ని అభివృద్ధి చేస్తాం

అతి పురాతనమైన పీర్లకొట్టాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో నేరేడ్‌మెట్‌లో పీర్ల పండుగ సందర్భంగా పురాతనమైన పీర్ల కొట్టాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు నాయకులు రమేష్, సాయినాథ్‌షేక్, జావేద్, సాయినాథ్, మొహమ్మద్ తబ్రీజ్, మొహమ్మద్ మోయిజ్ ఆలీ తదితరులు వినతి పత్రం అందజేశారు.

#### సమస్యలను పరిష్కరించాలి

**నేరేడ్‌మెట్:** నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ శ్రీ క్రిష్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీకి సంబంధించిన సీవరేజీ లైన్స్, తాగు నీటిపైపులైన్లు, సీసీ రోడ్లు, పార్కు అభివృద్ధి తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వివిధ శాఖ అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.కార్యక్రమంలో అధ్యక్షులునరేష్, సెక్రటరి ఆరిఫ్‌ఖాన్, దినేష్‌కుమార్, ధర్మారావు పాల్గొన్నారు.

**అల్వాల్:** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మచ్చబొల్లారండివిజన్‌లోని ఏంఫర్ సేవ అనాథాశ్రమంలో సురేష్ సేవ సమితి వ్యవస్థాపకులు,బీఆర్ఎస్ నాయకులు నార్ల సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఆరోగ్య కేంద్రాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించాలి



యోగా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ ఉమా గౌరి

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 18:** ఆరోగ్య కేంద్రాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరి సూచించారు. కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ఉమా గౌరి మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి,జిల్లా ఆయుష్ అధికారి డా శ్రీవల్లి , ఆయుర్వేద సీనియర్ వైద్య అధికారి డా. జంగయ్య, ఆయుర్వేద వైద్య అధికారి డా శ్రీదేవి ,ఆయుర్వేద ఫార్మసిస్ట్ భిక్షపతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వాతి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4291 మంది ఖాతాల్లో రైతు భరోసా



కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 18:** జిల్లాలో 4291 మంది రైతుల ఖాతాల్లో రూ. 2.57 కోట్ల రైతు భరోసా జమ చేసినట్లు కలెక్టర్‌మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు.

## కలెక్టర్‌కు టీఎన్‌జీఓ నాయకులు సన్మానం



**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 18:** నూతనంగా నియమితులై జిల్లా కలెక్టర్ మనుచౌదరిని టీఎన్‌జీఓ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ అధ్యక్షులు రవి ప్రకాష్, కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి శేషసాయి, గిరికాంత్, నాయకులు అశ్విని, నాగరాజు, వినయ్‌కాంత్,కార్తీక్, కిశోర్, లక్ష్మయ్య, అక్షయ్ కుమార్, ఉమాకాంత్, లక్ష్మీప్రసన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**మేడ్చల్, జూన్ 18 :** మేడ్చల్ డిపో నుంచి పలు పుణ్యక్షేత్రాలకు విహార యాత్రలకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయా డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈనెల 27న ఉదయం 5:00గంటల మేడ్చల్ నుంచి బయల్దేరి కాళేశ్వరం 11:00/13:30 అక్కడి నుంచి రామప్ప ఆలయం 15:30/16:30 వరంగల్ భద్రకాళి ఆలయం 18:15/19:00 తదుపరి వేయి స్తంభాల ఆలయం 19:00/19:50 చివరికి మేడ్చల్ కు 22:10 వస్తుంది అని చెప్పారు. పెద్దలకు రూ.1200, పిల్లలకు రూ.700, మరిన్ని వివరాలకు 9849737131కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సుధాకర్ అసిస్టెంట్ మేనేజర్ రామారావు ఉన్నారు.

#### చెంగిచెర్ల డిపో నుంచి..

**కాప్రా / బోడుప్పల్:** ఆలయాల దివ్యదర్శనాలు కల్పించేందుకు ఆర్టీసీ ప్రవేశపెట్టిన ప్రత్యేక టూర్ ప్యాకేజీని భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్,కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్‌కుమార్ కే.కవిత సూచించారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 27న చెంగిచెర్ల డిపో నుంచి ఉప్పల్ చౌరస్తా మీదుగా ముచ్చింతల్‌లోని శ్రీ అనంతపద్మనాభ స్వామి ఈలయం, కొత్తూర్ మీదుగా షాద్‌నగర్‌లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, అమ్ముపల్లిలోని శ్రీ సీతారామ స్వామి ఆలయం, వెండికొండలోని వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయాల దివ్యదర్శనాల నిమి త్తం ప్రత్యేక ప్యాకేజ్ టూర్ బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. 40 మంది ప్రయాణికులు కలిగి ఉంటే వారి కాలనీ వద్ద నుంచి ఆలయ దర్శనాలకు తీసుకువెళ్లనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ప్యాకేజీలో పెద్దలకు రూ. 600, పిల్లలకు రూ. 300 ఉంటుందన్నారు. ఉదయం 5 గంటలకు ఈసీఐఎల్ బస్‌స్టేషన్ నుంచి బయలు దేరి ఎంజీబీఎస్ మీదుగా వికారాబాద్ వెళ్తుందనీ, తిరుగు ప్రయాణంలో రాత్రి 8 గంటలకు ఈసీఐఎల్ చేరుతుందని తెలిపారు.ఈసీఐఎల్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కుషాయిగూడ డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

# డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్,జూన్18:** డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని రిట్రీట్ కాలనీలో అధికారులతో కలిసి బుధవారం పర్యటించారు. ముఖ్యంగా కాలనీ మెయిన్ గేటు ముందుగా వెళ్తున్న నాలాను అక్రమ కట్టడం కూల్చకుండా కాలనీ నుంచి మళ్లింపు చేయడం పట్ల కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో ఉన్న సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని కాలనీ వాసులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం ఈఈ శ్రీకాంతి, డీఈ ప్రశాంతి, ఏఈ వరుణ్ దేవ్, కాలనీ వాసులు ఉన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులు త్వరగా ప్రారంభించాలి



జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి

**మల్లాపూర్, జూన్ 18:** డివిజన్ పరిధిలోని కొన్ని సమస్యలపై బుధవారం వార్డు కార్యాలయంలో జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్‌లతో కలిసి కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్ కాలనీ, బాబానగర్ కాలనీ, నెహ్రూ నగర్ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, మర్రిగూ డా, బాబా నగర్ ( నాచారం ) ఓల్డ్ మల్లాపూర్‌లో మంజూరైన భూగర్భ డ్రైనేజీ పనులు త్వరగా మొదలు పెట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కేపీఆర్ఐటీలో కెరీర్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు



కేపీఆర్ కళాశాలలో కార్యక్రమంలో మాట్లాడుతున్న జాషువా డేవిడ్

**ఘట్ కేసర్, జూన్ 18:** విద్యార్థుల భవిష్యత్ మారుస్తూ కార్పొరేట్ ప్రపంచానికి దగ్గర చేసేందుకు కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ దోహదపడుతుందని ఇంఫొసిస్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ జోషువా డేవిడ్ అన్నారు.ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఘనపూర్‌లోని కేపీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం కెరీర్ డెవలప్ మెంట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రతాపరెడ్డి, వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ స్ట్రాటజీ దివ్యా రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనాథ్, డీన్ శ్రీవాస్తవా తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న బాలుడి రిమాండ్

**ఘట్ కేసర్, జూన్ 18:** గంజాయి విక్రయిస్తున్న ఓ బాలున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం...ఎదులాబాద్‌కు చెందిన ఓ బాలుడు (17) గంజాయికి అలవాటు పడి తనతో పాటు ఘట్‌కేసర్ ప్రాంతాల్లో విద్యార్థులకు గంజాయి విక్రయిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారు. తన స్నేహితుడైన రవితో కలిసి ఒడిస్సాలోని మల్కాన్‌గిరికి వెళ్లి అక్కడి నుంచి 3.13 కిలోల గంజాయిని సోను అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేశాడు. అక్కడి నుంచి రైలు ద్వారా ఘట్‌కేసర్ చేరుకుని ఈనెల 17 ఎన్ఎఫ్‌సీనగర్ సమీపంలోని చందుపట్లగూడ లింగారెడ్డి వెంచర్‌లో కొందరి వ్యక్తులు, విద్యార్థులకు అమ్ముతుండగా అనుమానం వచ్చిన ఘట్‌కేసర్ పెట్రోలింగ్ పోలీసులు ఆ బాలున్ని పట్టుకొని తనిఖీ చేయగా గంజాయి దొరికింది. అతన్ని అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రికార్డులు పరిశీలించాకే ఏకశిల కాలనీపై నిర్ణయం

**పోచారం,జూన్18:** పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ పరిధిలోని ఏకశిల కాలనీ వెంచర్ రికార్డులు పూర్తి స్థాయిలో పరిశీలించాకే నిర్ణయం తీసుకొని ముందుకు వెళుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఏకశిల కాలనీ బాధితులు అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకు శివారెడ్డి, న్యాయవాది జుబేర్ ఆధ్వర్యంలో హైడ్రా అధికారులను కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో సమస్యలు వస్తున్నాయని,తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో బుధవారం కమిషనర్ రంగనాథ్ తన బృందంతో ఏకశిల కాలనీని పరిశీలించారు. అనంతరం బాధితులతో సమావేశం అయ్యారు. అంతకు ముందు హైడ్రా కమిషనర్ సంస్కృతిటౌన్‌షిప్ అప్రోచ్ రోడ్లను పరిశీలించారు. ఏకశిల కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,ప్లాట్ యజమానులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహక అక్షరాభ్యాసం



చిన్నారులతో అక్షరాలను దిద్దిస్తున్న ఎంఈఓ

**అల్వాల్‌జూన్ 18:** ప్రభుత్వ బడుల్లో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఎంఈవో కృష్ణమూర్తి సూచించారు. బుధవారం మచ్చబొల్లారం డివిజన్ కౌకూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సుమారు 30 మంది చిన్నారులను అంగన్‌వాగడీలో చేర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, ఉపాధ్యాయులు రిబ్కా, జయంతి, బలరాం, కైలాసపతి, తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ సమగ్రాభివృద్ధికి సంక్షేమ సంఘం కృషి



కుషాయిగూడలో ఏర్పాటు చేసిన సూచికబోర్డును ప్రారంభిస్తున్న కుషాయిగూడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి

**చర్లపల్లి, జూన్ 18:** కుషాయిగూడ సమగ్రాభివృద్ధికి కుషాయిగూడ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడలోని పలు కాలనీల్లో కుషాయిగూడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూచికబోర్డులను సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణిగౌడ్, కాలనీవాసులతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు.

కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వీరేశం, కిశోర్‌గౌడ్, యాదయ్య, వాసుదేవ్ ముదిరాజ్, ప్రభాకర్, వెంకటేశ్, అనిల్‌బాబు, రవి, లక్ష్మణ్‌గౌడ్, బాల్ నర్సింహ, బ్రహ్మచారి, గోపాల్, చంద్రశేఖర్, శ్రీధర్, వెంకటేశ్‌గౌడ్, దినేష్, క్రాంతి, శంకర్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సుదర్శన్, బాలకృష్ణ, సాకేత్‌గౌడ్, రమేశ్ చౌదరి, లక్ష్మణ్, రాజేశ్, బాలరాం చౌదరి, సోనుచౌదరి, రాజుశర్మ, నర్సింహ, శ్రీను, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్‌పై ప్రత్యేక డ్రైవ్



రామంతాపూర్‌లో శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి.

**రామంతాపూర్, జూన్ 18:** వర్షాకాల నేపథ్యంలో శానిటేషన్‌పై ప్రత్యేక డ్రైవ్‌ను రామంతాపూర్ డివిజన్ కామాక్షిపురం, వివేక్‌న గర్‌లో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ప్రారంభించారు. పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ కౌన్సిలర్ శ్రీనివాసచారి, కాలనీ మాజీ అధ్యక్షులు రవి, కాలనీ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, లింగం, రాజ్ కుమార్, ఎస్ఎఫ్ఏ బాబు రావు, సిబ్బంది కాలనీవాసులు ఉన్నారు.

## పేదల ఇండ్లు కూల్చితే ఉవ్వెత్తున ఉద్యమిస్తాం

**జవహర్‌నగర్, జూన్ 18:** 25ఏండ్ల క్రితం గుడిసెలు వేసుకున్న ప్రాంతంతో రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణలంటూ పేదల ఇండ్లను కూల్చడం తగదని, పేదల ఇండ్ల జోలికి వస్తే ఉవ్వెత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోస్, జిల్లా కార్యదర్శి ఉమామహేష్ హెచ్చరించారు. జవహర్‌నగర్‌లో పేదల ఇండ్లను రెవెన్యూ అధికారులు కూల్చడాన్ని నిరసిస్తూ కాప్రా తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, నర్సింహ, సహదేవ్, జంగయ్య, స్వరూప, లక్ష్మీనారాయణ, రాజేశ్వరి, సత్యం, కవిత, వెంకటేష్, సూర్యం, ఎల్లయ్య, మాధవి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నేరేడ్‌మెట్, జూన్ 18:** రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సందీప్ కుమార్ సూచించారు. బుధవారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైం కేసులలో డబ్బులు పోగట్టుకున్న 52మంది బాధితులకు కోర్టు ద్వారా ప్రాసెస్ చేసి రూ. 8,33,615 సంబంధిత బాదితులకు డబ్బులు రిఫండ్ చేశారు. వాటికి సంబంధించిన ఆర్డర్ కాఫీలను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీ కాంతయ్య, కానిస్టేబుల్ రఘు, నాగలత, కుమారి, స్వప్న, తదితరులు ఉన్నారు.

## ఏఈ స్వరూపకు ఏసీబీ కోర్టు రిమాండ్

**నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జూన్ 18 (నమస్తే తెలంగాణ)** జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న స్వరూపను నాంపల్లిలోని ఏసీబీ కోర్టు ఎదుట బుధవారం అధికారులు హాజరుపర్చారు. 14రోజులపాటు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు నిందితురాలిని చంచల్‌గూడా మహిళా కారాగారానికి తరలించారు. చర్లపల్లి డివిజన్ విభాగంలో ఏఈగా విధులు నిర్వహిస్తుండగా, కాంట్రాక్టర్ నుంచి రూ.1.20 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్టు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. సీసీరోడ్డు నిర్మాణానికి సంబంధించి బిల్లు రూ.28.50లక్షలకు గాను రూ.26 లక్షలు బిల్లు చెల్లించి, మిగతా రూ.2.50 లక్షల బిల్లు చేయడానికి రూ.2లక్షలు లంచంగా ఇవ్వాలని స్వరూప డిమాండ్ చేసినట్టు తెలిపారు. ఈ విషయంలో కాంట్రాక్టర్ రూ.1.20 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్న అనంతరం సదరు కాంట్రాక్టరు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్టు తెలిపారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ సమక్షంలోకాప్రా సర్కిల్ ప్రాంగణంలో కాంట్రాక్టర్ రాంరెడ్డి ఆమెకు రూ.1.20 లక్షలు ఇస్తుండగా వలవేసి రెడ్‌హాండెడ్‌గా పట్టుకున్నట్టు తెలిపారు.

## ఇద్దరు అదృశ్యం



తడకమహేశ్(ఫైల్)

**ఘట్‌కేసర్,జూన్ 18:** వివాహిత అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం..ఘట్‌కేసర్‌కు చెందిన కంచుకం వెంకటేష్ అతని భార్య నందిని(24) ఇటీవల భార్యాభర్తల మధ్య కలహాలు నెలకొడంతో ఈనెల 15న ఎవరికి చెప్పకుండా పిల్లలను వదిలి వెళ్లిపోయింది. ఇంటికి చేరుకున్న భర్త భార్య కోసం చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మహిళ వివరాలు తెలిసినవారు ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ 8712662705, ఎస్సై సాయికుమార్ 8712580183ను సంప్రదించాలని కోరారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

**చర్లపల్లి:** యువకుడు అదృశ్యమైన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కుషాయిగూడలోని శుభోదయకాలనీలో నివాసముండే తడక మహేశ్(31)స్థానికంగా ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి నివాస ఉంటున్నాడు. ఈనెల 16న మహేశ్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలి

**శామీర్‌పేట, జూన్ 18 :** గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జీ తిప్పారపు లక్ష్మణ్‌మాదిగ సూచించారు. శామీర్‌పేటలో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌మాదిగ, మండల ఇన్‌చార్జి కృష్ణమాదిగ, జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్‌వై.అశోక్‌మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌మాదిగ, నాయకులు చిన్నస్వామి, చంద్రశేఖర్, జగన్, పెద్దస్వామి, యాదగిరి, సుదర్శన్, మహేశ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.